ఈనాడు
epaper.eenadu.net

# సచివాలయాల్లో ఖాళీలను భర్తీ చేయండి

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల సమీక్షలో ముఖ్యమంత్రి జగన్

**ఈనాడు, అమరావతి:** గ్రామ సచివాలయాల్లో 15,971 ఉద్యోగ ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను మంత్రి రామచంద్రారెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో ఖాళీల అంశం ప్రస్తావనకు రాగా వెంటనే భర్తీ చేయాలని సూచించారు. కొత్తగా మరో 300 సచివాలయాలను ఏర్పాటు చేయాలని.. వీటితో 3వేల మందికి ఉద్యోగాలొస్తాయని చెప్పారు.